## నేటి నుంచి ఉచిత యోగా, ధ్యాన శిబిరం

రుద్రూర్, జూన్ 14 : మండలకేంద్రంలోని యోగా భవనంలో పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఉచిత యోగా, ధ్యాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పతంజలి యోగా సమితి సోషల్ మీడియా అధ్యక్షుడు విశ్వనాథ్ మహాజన్ శనివారం తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాఈ నెల 15 నుంచి 21 వరకు ఉచితంగా యోగా, ధ్యాన శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఉదయం 5.15 నుంచి 6.30 వరకు శిబిరానికి రావాలని సూచించారు.

## నాయక్‌వాడి నర్సయ్యకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

డిచ్‌పల్లి, జూన్ 14 : రైతాంగ పోరాట యోధుడు, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు నాయక్‌వాడి నర్సయ్యకు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జేపీ గంగాధర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. నర్సయ్య పోరాట స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలను నిర్మిద్దామన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయినాథ్, సుప్రియ, లక్ష్మి, శాంత, రాజమణి, పాండు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న రెజ్లింగ్ యువజన సంఘాల సభ్యులు

ఇందల్వాయి, జూన్ 14 : మండలంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన గూండ్ల కిషన్ ఇటీవల మృతిచెందాడు. గ్రామంలోని రెజ్లింగ్ యూత్ సభ్యులు బాధిత కుటుంబానికి శనివారం రూ.11 వేల ఆర్థిక సాయం అందజేశారు. పలు యువజన సంఘాల ప్రతినిధులు కూడా ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రెజ్లింగ్ యూత్ సభ్యుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కంకర తేలిన రోడ్లు.. వాహనదారుల ఇక్కట్లు..



నగరంలోని గుర్బాబాది రోడ్డుపై తేలిన కంకర



వాహనాలు వెళ్లడంతో రోడ్డుపై లేచిన దుమ్ము

జిల్లాకేంద్రంలోని గుర్బాబాది రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారింది. చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతున్నది. రెండేండ్లుగా రోడ్డుపై కంకర తేలడంతో పాటు దుమ్ము దూళితో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈరోడ్డు గుండా రైల్వే గూడ్స్, మార్కెట్ యార్డులోకి వచ్చే లారీలు పెద్ద సంఖ్యలో తిరుగుతాయి. దీంతో రోడ్డు కొట్టుకుపోయి, కంకర తేలింది. భారీ వాహనం వెళ్తే దుమ్ముతో వెనుక ఉన్న వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని కోరుతున్నారు.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు సీజ్

ఇందల్వాయి, జూన్ 14 : ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లోలం వాగులో నుంచి శనివారం మధ్యాహ్నం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు వాగు వద్దకు వెళ్లి చూడగా నాలుగు ట్రాక్టర్లను ఇసుకతో లోడ్ చేసి ఉంచారని తెలిపారు. ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశామని వెల్లడించారు. ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- పోలీస్ కమిషనర్ సాయిచైతన్య హెచ్చరిక
- మోర్తాడ్ దాడి ఘటనలో పలువురిపై కేసు నమోదు

వినాయక్‌నగర్, జూన్ 14 : సమాజంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య హెచ్చరించారు. మోర్తాడ్ మండలానికి చెందిన రొయ్యల సురేశ్‌పై పలువురు దాడి చేసిన ఘటనలో నిందితులపై కేసులు నమోదు చేసి, జైలుకు పంపినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మోర్తాడ్ మండలానికి చెందిన రొయ్యల సురేశ్ ఈనెల 11న కారులో వెళ్తుండగా మార్గమధ్యంలో స్థానిక మసీదు వద్ద రోడ్డుపై బైక్ నిలిపి ఉన్నది. మహ్మద్ షాహబాజ్, అబ్దుల్ మజార్‌ను బైక్ తీయమని అడిగితే వారిద్దరూ కలిసి సురేశ్‌ను బూతుమాటలు తిట్టడంతోపాటు అతడిపై బైక్ ఎత్తివేసి, రాడ్‌తో తలపై కొట్టారని వివరించారు. అదే సమయంలో అక్కడ ఉన్న మరికొందు వారికి సహకరిస్తూ కొట్టారని తెలిపారు. సురేశ్ భార్య సౌమ్య మోర్తాడ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై విక్రమ్ కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారని పేర్కొన్నారు. సురేశ్‌పై దాడి చేసిన షాహబాజ్, అబ్దుల్ మజార్, వారికి సహకరించడంతో దాడిచేసిన మహ్మద్ అస్లాం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ అర్బాస్, మహ్మద్ ఫయాజ్‌ను అరెస్టు చేసి, జైలుకు పంపినట్లు వెల్లడించారు. ఎవరికైనా వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించడం, సమాజంలో ఉద్రిక్తతలను రెచ్చగొట్టేలా వ్యవహరించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా అల్లర్లు సృష్టిస్తే సమీప పోలీస్‌స్టేషన్‌లో లేదా డయల్ 100, స్పెషల్ బ్రాంచ్ 87126 59777, పోలీస్ కంట్రోల్ రూమ్ 08462-226090 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## చిరుజల్లులకే రోడ్డంతా చిత్తడి..



బురదమయంగా మారిన ఎత్తొండ–వల్లభాపూర్ ఎక్స్‌రోడ్డు

కోటగిరి, జూన్ 14: మండలంలోని ఎత్తొండ– వల్లభాపూర్, ఎత్తొండ– పెంటాకుర్దు మీదుగా బోధన్ వేళ్లే రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారుతున్నది. రోడ్డుపైన గుంతలు పడడంతోపాటు వర్షపు నీరు నిల్వ ఉండడంతో గుంతలు కనిపించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. చిన్నపాటి వర్షానికే గుంతల్లో మోకాలు లోతు నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చి వేయించాలని కోరుతున్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి, జూన్ 14 : ఎస్‌బీఐ –డిచ్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో పురుషులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్‌బీఐ సంస్థ డైరెక్టర్ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీ రిపేరింగ్ (30 రోజులు), సెల్‌ఫోన్ రిపేరింగ్ (30 రోజులు)పై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన సదుపాయం, హాస్టల్ వసతి ఉంటుందని తెలిపారు. 19–40 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉన్న నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత యువకులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు ఆధార్, రేషన్ కార్డు, ఎస్సెస్సీ మెమో, ఐదు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఘన్‌పూర్‌లోని సంస్థ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. మన్ని వివరాలకు 08461-29428 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం




రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

సిరికొండ/ ఖలీల్‌వాడి, జూన్14 : ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని మండలంలోని తూంపల్లిలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. రక్తదానం చేసిన తూంపల్లి గ్రామ యువకులను ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు.

జిల్లాకేంద్రంలో జోస్ ఆలుక్కాస్ జ్యువెల్లరీ షోరూం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని జీజీహెచ్ రక్తనిధి కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సంజయ్, అకౌంట్స్ మేనేజర్ జితిన్, ఫ్లోర్ మేనేజర్ మణికందన్, సిబ్బంది సనూప్, నరేందర్, ప్రేమ్‌చంద్, సందీప్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



కొత్తపల్లి రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

కోటగిరి/ ధర్పల్లి, జూన్ 14 : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోటగిరి నాయబ్ తహసీల్దార్ మధు కోరారు. మండలంలోని కొత్తపల్లి రైతువేదికలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కొత్తపల్లి రెవెన్యూ పరిధిలో 20 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో గిర్దావర్ సయ్యద్ హుస్సేన్, మనోజ్, అహ్మద్, రైతులు పాల్గొన్నారు.

ధర్పల్లి మండల కేంద్రంలోని రైతుకేంద్రంలో ఈనెల 16న ఉదయం 10 గంటల నుంచి రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శాంత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోని రైతులు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Chevula Gangadhar S/o Chevula Gangaram, Age 35 Yrs, Occ:Business, R/o H.No.2-69. Chandrayanpally Village, Indalwai (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of Chevula Shailaja W/o Chevula Gangadhar (**Co-Borower** / Property Holder). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF PROPERTY**

Southern Portion of Open Plot No.12, Lies in Sy.No's.155/C1, 155/D, 155/E/2, 155/L, 155/M, 159/17C/2, 159/18A, 159/18B & 159/19, Vide L.P.No. 500/2017/HRO/H1 admeasuring North to South: 20.0 feet and East to West: 54.0 feet, the total area of which **1080.0 Sq.feet or equal to 120.0 Sq.Yards, equivalent to 100.3 Sq.Meters** situated at Elchipur Village of Kamareddy Mandal and District, within the limits of G.P Adloor, MP Kamareddy, Registration Sub-Dist Kamareddy and Registration Dist.Nizamabad

**Bounded by:- North ::** Remaining Portion of Open Plot No. 12, **South ::** Open Plot No.13, **East ::** Open Plot No.7, **West ::** 33.0 feet wide Road

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Mohd.Misbah Uddin** S/o Mohd.Badar Uddin, Age 55 Yrs, Occ:Business, R/o H.No.9-20-118, Rahmat Pura Colony, Bodhan Road, Nizamabad of Nizamabad Dist (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY - A**

The Part of Open Plot No.10 towards Eastern side, Measuring (105.11) Square yards or (87.88) Square meters, being part of and comprised in Survey No.2470/ అ, ఆ, ఇ, ఈ of Nizamabad shivar Mandal and district, Nizamabad, within the Municipal Corporation limits of Nizamabad, Registration Sub District and Registration District Nizamabad **As bounded by: North::** Plot No.(13), **South ::** 20'-0" Wide road, **East ::** Plot No.(11), **West ::** Part of Same Plot No.(10)

**SCHEDULE OF THE PROPERTY - B**

The Open Plot No.8 measuring (200.00) Square yards or (167.22) Square meters, being part of and comprised in Survey No.2470/ అ, ఆ, ఇ, ఈ of Nizamabad shivar situated in Ward No.(9), Block No.(20), Near to House No.9-20-148 at Malapally (Valmik Nagar), Nizamabad within the Municipal Corporation Limits of Nizamabad, Registration Sub District and Registration District Nizamabad

**As bounded by: North ::** 20'-0" Wide road, **South ::** Neighbour's Land, **East ::** Plot No.(7), **West ::** Plot No.(9)

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**PASSPORT LOST**

★I, KANNEPALLI DATTADRI S/o. KANNEPALLI VITTAL, H.No.5-28, Vill & Mdl: Velpur, Dist. Nizamabad. T.G. while I Travelling on Bike from Lakhora to Velpur on 02/05/2025 I lost my original Passport No.**P3927625** if any one found please contact: 7036957102.

**NTZ-336103**

**పట్టాపాస్‌బుక్ పోయినది**

అంగోత్ సోనాబాయి భర్త శ్రీను (శ్రీనివాస్) ఇ.నెం.1-73, గ్రా॥ కారెగాం, మం॥ చందూర్, జి॥ నిజామాబాద్. తెలంగాణ నా పట్టాపాస్‌బుక్ నెం. T11250090392 కారెగాం గ్రామంలో బైక్‌పై వెళ్ళుచుండగా పడిపోయినది. దొరికినవారు సం॥ 63044 26482.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న సీపీ సాయిచైతన్య, సన్మానిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజారెడ్డి

## కలెక్టర్‌ను కలిసిన సీపీ

వినాయక్‌నగర్/ సుభాష్‌నగర్, జూన్ 14 : జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కలెక్టర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బదిలీపై వెళ్తున్న రాజీవ్ గాంధీ హన్మంతుకు సైతం వీడ్కోలు పలికి సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ బి. తారకం, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్'



సాలూరలో మాట్లాడుతున్న బోధన్ ఏసీపీ శ్రీనివాస్

బోధన్ రూరల్, జూన్ 14: నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. సాలూర మండల కేంద్రంలో శనివారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ సెర్చ్) కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. సంబంధిత పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. స్థానికంగా అనుమానితులు అపరిచితులు ఉంటే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి వివరాలు కార్డెన్ సెర్చ్ ద్వారా తెలుస్తాయన్నారు. సీజ్ చేసిన వాహనాలకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు తీసుకువస్తే వాహనాలను విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో బోధన్ రూరల్, పట్టణ సీఐ విజయ్‌బాబు, వెంకటనారాయణ, ఎస్సై లు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



బోధన్‌లో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

శక్కర్‌నగర్, జూన్ 14:ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ సూచించారు. శనివారం బోధన్ పట్టణంలోని ప్రధాన వీధుల్లో పట్టణ పోలీసులు ర్యాలీ నిర్వహించారు. పలు ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు చట్టాలు, వాటి అమలుపై సీఐ ప్రజలకు వివరించారు. ముఖ్యంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. సీపీ, ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సంస్థలను రాత్రి 10.30 గంటలకు మూసివేయాలని, లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని సీఐ వెల్లడించారు. ప్రజాక్షేమం కోసం పోలీసులు చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ఎస్సైలు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ

వేల్పూర్, జూన్ 14: రామన్నపేట్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టి శనివారం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశామని ఐకేపీ సీసీ ప్రకాశ్ తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య సీఏలు, మహిళా మండల అధ్యక్షులు, హెచ్‌ఎంలు, వీడీసీ మెంబర్లు పాల్గొన్నారు.

## ఎఫ్‌ఎల్ ఎన్ వండర్ బాక్స్‌లు అందజేత

బాల్కొండ, జూన్ 14: ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల విద్యార్థుల విద్యా సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు ఎఫ్‌ఎల్‌ఎన్‌లో భాగంగా ప్రభుత్వం బోధనోపకరణాలను అందిస్తున్నదని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఎఫ్‌ఎల్‌ఎన్ వండర్ బాక్స్‌లను శనివారం పలు పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. విద్యార్థులకు ఆటలు, వినోదంతో కూడిన బోధన అందించేలా బోధనోపకరణాల కిట్లను రాష్ట్రంలోని అన్ని మండలాలకు సరఫరా చేయగా వాటిని పాఠశాలలకు అందజేస్తున్నట్లు తెలిపారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

భీమ్‌గల్, జూన్ 14: ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భీమ్‌గల్ ఎస్సై మహేశ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం మత్తు పదర్థాలతో కలిగే అనర్థాలను వివరించే పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఎవరైనా గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా వెంటనే 1908కి డయల్ చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి అజయ్ పవార్, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

ఆర్మూర్‌టౌన్,జూన్14: అవ్వకు బువ్వ కార్యక్రమంలో భాగంగా శనివారం రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్మూర్ ఆధ్వర్యంలో పట్టణంలోని జిరాయత్ నగర్‌లో సంస్థ అధ్యక్షుడు ఖాందేశ్ శ్రీనివాస్ పలువురు వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు విద్య ప్రవీణ్ పవార్, విద్య గోపికృష్ణ, పట్వారీ తులసి, ఖాందేశ్ సత్యం, మీరా శ్రవణ్, రాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

మోర్తాడ్/భీమ్‌గల్,జూన్14: ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల్‌లో శనివారం అదే గ్రామానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులు పంపిణీ చేశారు. బద్దం సుజాతకు రూ.60వేలు, శ్రీరాములదామోదర్‌కు రూ.38వేలు, సూదికప్పు పెద్దదేవన్నకు రూ.20వేలు, వైనర్ల గంగనర్సుకు రూ.14వేలు, దేశబోయిన కృపకు రూ.20వేలు, తంగళ్లపల్లి చిన్నభూమన్నకు రూ.27వేలు, మహ్మద్ సోఫియాకు రూ.27వేలు, మాదం లతకు రూ.29,500 చెక్కులను పంపిణీ చేశారు. భీమ్‌గల్ పట్టణంలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య పంపిణీ చేశారు. మున్సిపల్ పరిధిలో 20 మందికి చెక్కులు మంజూరైనట్లు తెలిపారు.

## అనాథకు ఆర్థిక సాయం

నందిపేట్, జూన్14: మండలంలోని బజార్‌కొత్తూర్‌కు చెందిన ఆదివాసీ నాయక్‌పోడ్ కులానికి చెందిన 17 ఏండ్ల బాలిక భవానికి పలువురు శనివారం ఆర్థిక సాయం అందించారు. బాలిక తల్లిదండ్రులు ఏడాది వ్యవధిలో మృతి చెందారు. అనాథగా మిగిలిన ఆమె తన నాన్నమ్మ వద్ద ఉంటున్నది. ఈ విషయాన్ని జిల్లాలోని ఆదివాసి నాయక్‌పోడ్ కులస్తులు సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని వారికి తోచిన సాయం ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రూ.39 వేలు అందించారు. నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఆదివాసి నాయకపోడ్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు, జిల్లా కేంద్రంలోని విజయలక్ష్మి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బండారి భోజన్న రూ.50 వేలు అందజేశారు. మొత్తం రూ.89వేలు జమ కావడంతో అందులో రూ.75వేలను బాలిక భవాని పేరున బ్యాంకులో డిపాజిట్ చేశారు. మిగిలిన రూ.14 వేల నగదును బాలికకు అందించారు. కార్యక్రమంలో నాయకులు భోజన్న, రాంచందర్, గంగాధర్, నవీన్, వనిత, సాగర్, శ్రీనివాస్, గౌతం, నరేశ్, ఆదివాసి నాయక్‌పోడ్ కులస్తులు పాల్గొన్నారు.

## బోధన్ లోక్ అదాలత్‌లో 1794 కేసుల పరిష్కారం



లోక్ అదాలత్‌లో కేసులు పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్

శక్కర్‌నగర్, జూన్ 14: బోధన్ పట్టణంలోని న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 1794 కేసుల పరిష్కారం అయ్యాయి. కోర్టులో నిర్వహించి నాలుగు బెంచ్‌లకు గాను మొదట బెంచ్‌లో ఇన్‌చార్జి ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్, రెండో బెంచ్‌లో సబ్ జడ్జి కాంచన రెడ్డి, మూడో బెంచ్‌లో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత, నాలుగో బెంచ్‌లో అదనపు న్యాయమూర్తి సాయిశివల సమక్షంలో కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ బెంచ్‌ల్లో సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు డాక్టర్ మధుసింగ్, సీహెచ్‌వీ హన్మంత్ రావు, కల్యాణితోపాటు న్యాయవాదులు సభ్యులుగా కేసులను పరిష్కరించారు. ఈ కేసుల పరిష్కారంతో పాటు రూ.79,96,295 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

మాక్లూర్, జూన్14: మండలంలోని దాస్‌నగర్‌లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ ప్రక్రియ ఈనెల 23 వరకు కొనసాగుతుందని ప్రిన్సిపాల్ లావణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ ఎంపీసీ, బీఎస్సీ ఎంఎస్‌సీఎస్, బీఎస్సీ బీజడ్సీ, బీఎస్సీ ఎంజడ్సీ, బీకాం (సీఏ), బీకాం (జనరల్), బీఏ (హెచ్‌ఈపీ)కోర్సుల్లో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. దోస్త్ ఐడీతో వచ్చిన ఎస్సీ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు వివరాలకు 7995010688, 9703399752 నంబర్లలో సంప్రదించాలని ఆమె సూచించారు.

## 19న టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభ

వేల్పూర్, జూన్ 14: 19న సిరికొండ మండల కేంద్రంలో టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించనున్నట్లు టీయూసీఐ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి జిల్లాల నాయకుడు అరవింద్ అన్నారు. మండలంలోని లక్కోరాలో శనివారం పీకేటీపీ బీడీ సెంటర్ ఎదుట మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్మికులు గంగాధర్, లింబాద్రి, అన్వర్, పద్మ, హేమలత, సాయన్న, రాజేందర్, ఆనంద్, కావేరి, మానిష, జ్యోతి, మురళి, రమేశ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో ఆర్మూర్ విద్యార్థిని ప్రతిభ



నక్షత్ర

ఆర్మూర్‌టౌన్, జూన్14: పట్టణానికి చెందిన పవార్ కృప నక్షత్ర నీట్ 2025లో ఆలిండియా 3050 ర్యాంకు సాధించినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు అంబిక, ప్రవీణ్ పవార్ శనివారం తెలిపారు. తమ కుతూరు ఆర్మూర్ పట్టణంలో విద్య హై స్కూల్‌లో పదో తరగతి వరకు, ఇంటర్మీడియెట్ శ్రీ చైతన్య కళాశాల హైదరాబాద్‌లో పూర్తి చేసిందని పేర్కొన్నారు.

## కేజ్‌వీల్ ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి

బోధన్ రూరల్, జూన్ 12: మండలంలోని సంగం గ్రామంలో కేజ్‌వీల్ ట్రాక్టర్ కింద పడి ఒకరు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్ర సాయిలు (48) గ్రామంలోని చౌరస్తా వద్ద టీ తాగి నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నాడు. ఎదురుగా అతివేగంగా వస్తున్న కేజ్‌వీల్ ట్రాక్టర్ ఎర్ర సాయిలును ఢీకొని ఆయనపై నుంచి వెళ్లింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కొడుకు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

నందిపేట్, జూన్ 14: మండలంలోని బాద్గుణ గ్రామానికి చెందిన అల్లూరి లింగారెడ్డి (57) కడుపునొప్పి భరించలేక గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. లింగారెడ్డి గతేడాదిగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. కాగా శుక్రవారం ఉదయం నిర్మల్ జిల్లా పంచగుడిలోని తన చెల్లి ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయల్దేరాడు. కానీ కడుపునొప్పిని భరించలేక ఉమ్మెడ శివారులోని బ్రిడ్జిపై నుంచి గోదావరినదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం గోదావరిలో నుంచి మృతదేహాన్ని బయటికి తీశారు. మృతుడి అల్లుడు సాయిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## మనస్తాపంతో...

శక్కర్‌నగర్, జూన్ 14: బోధన్ పట్టణంలోని షర్బతీ కెనాల్ ప్రాంతంలో ఇలియాజ్ ఖాన్ (27) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణ సీఐ వెంకట నారాయణ కథనం మేరకు.. ఇలియాజ్ ఖాన్ అక్కా బావల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. వారిని సముదాయించినా గొడవలు సద్దుమణగకపోవడంతో మనస్థాపానికి గురైన ఇలియాజ్ ఖాన్ ఈనెల 13న అర్ధరాత్రి తర్వాత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి సోదరుడు అల్తాస్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ తెలిపారు.

## ఎస్సారెస్పీలోకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

మోర్తాడ్, జూన్ 14: ఎస్సారెస్పీలోకి ఎగువ నుంచి వరద కొనసాగుతున్నది. శనివారం ప్రాజెక్ట్‌లోకి 2034 క్యూసెక్కుల వరద వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు(80.5టీఎంసీలు) కాగా ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 1063.10అడుగులు(13.717టీఎంసీలు)నీటినిల్వ ఉన్నది. కాకతీయ కాలువకు 100 క్యూసెక్కులు, మిషన్‌భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 341 క్యూసెక్కుల నీరు ఆవిరిరూపంలో వెళ్తున్నది. జూన్ 1 నుంచి ఇప్పటి వరకు ప్రాజెక్ట్‌లోకి 1.685 టీఎంసీల ఇన్‌ఫ్లో వచ్చింది. 0.758 టీఎంసీల అవుట్‌ఫ్లో కొనసాగింది.

## సంక్షిప్తంగా..

- **21న ఆలయ దుకాణాల వేలం** - ఆర్మూర్‌టౌన్,జూన్14: పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ దుకాణ సముదాయాల్లో కాంప్లెక్స్ షాపుల లీజు కోసం ఈ నెల 21న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రవీందర్ శనివారం తెలిపారు. ఆసక్తి ఉన్న వారు రూ.పదివేలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని సూచించారు.
- **గుత్పలో పోలీస్ కళాజాత**- మాక్లూర్, జూన్14: గుత్ప గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీస్ కళాజాత నిర్వహించినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆట, పాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం పాల్గొన్నారు.
- **కమ్మర్‌పల్లిలో నేడు పిల్లల వైద్యశిబిరం**- మోర్తాడ్, జూన్ 14: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం, సిరి పిల్లల దవాఖాన ఆధ్వర్యంలో పిల్లల వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు తపస్ మండల అధ్యక్షుడు సల్లూరికిషన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 0 నుంచి 15 ఏండ్ల లోపు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామని తెలిపారు.